


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com


# నిజామాబాద్ కామారెడ్డి


సోమవారం 9 డిసెంబర్ 2024 3 పేజీలు




# ఆసరా పించన్లు పెరిగేనా..?



## - సందిగ్ధంలో పెన్షన్ దారులు..!
## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవెర్చేనా.....?



**సూర్య ఎల్లారెడ్డి**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్లు 4000 చేస్తామని గత నవంబర్ నెలలో ఎన్నికల సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో 6 గ్యారంటీల పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం పెన్షన్ 4000 ఇస్తారా.? లేక 2000 ఇస్తారా.? లేక రైతుబంధులాగే పింఛన్లు ఇస్తారా ఆని పెన్షన్ దారులు అయోమయంలో ఉన్నారు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 4000 పెంచి తమ హామీని నిలబెట్టుకుంటారా అనే సందిగ్ధంలో పింఛన్దారులు కొట్టుమిట్టాడుతున్నారు తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులు , వింతంతువులు. ఒంటరి మహిళలు వికలాంగులు ఇతరులు ఎంతో మంది కి ఆసరాగా నిలిచేవి. ప్రజలు పెన్షన్ కొరకు ఆశగా ఎదురుచూస్తున్నారు పింఛన్ వస్తే మందు గోలీలకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించింది ఎంతో కొంత రూపాయలు చేతికి వచ్చేవి 200 రూపాయల పింఛన్ నుండి 2000 రూపాయల వరకు పెంచి టిఆర్ఎస్ ప్రభుత్వం అందించింది. 2లో..

నెత్తురోడిన జాతీయ రహదారి..

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి




**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రం శివారులో 44వ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడకు చెందిన కూర్ల రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు వివాహ నిమిత్తమై హైదరాబాదు నుండి బాన్సువాడకు కారులో వెళ్తుండగా, స్థానిక డబుల్ బెడ్ రూమ్ల సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని బలంగా ఢీకొనడంతో అందులో (మిగతా 2లో)

## నెరవేరబోతున్న గాంధారి ప్రజల కల

**సూర్య, గాంధారి**

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గాంధారి మండల ప్రజల కల అయిన సంఘం రేవు వంతెన నిర్మాణం త్వరలో నెరవేరబోతుంది. ఈ సందర్బంగా బ్రిడ్జి నిర్మాణానికి సంబందించిన సర్వేను ఇంజినీరింగ్ అధికారులు ఆదివారం ప్రారంభించారు. ఈ సర్వే పనులకు గాంధారి గ్రామ ప్రజలు సిబ్బందికి సహకరిస్తూ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరగా ప్రారభించాలని కోరారు. చాలా సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ కల నెరవేరుస్తున్నందుకు, ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ధన్యవాదాలు తెలిపారు.త్వరలో సంఘం రేవు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని గాంధారి మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ తెలిపారు.



కార్యకర్తల కుటుంబాలకు

## బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### - మాజీ ఎమ్మెల్యే సురేందర్



**సూర్య,లింగంపేట్**

కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఆయన శనివారం లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లోని కార్యక ర్తల కుటుంబాలను పరామర్శించారు.పరుమల్ల గ్రామా నికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గంట సంతోష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి (మిగతా 2లో)

## కామారెడ్డిలో సీనియర్ జర్నలిస్ట్ అనారోగ్యంతో మృతి

### - పలువురు సంతాపం వ్యక్తం
### - హైదరాబాద్ ఆస్పత్రిలో మృతి చెందిన దయానంద్

**సూర్యా కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు హరిమి శెట్టి దయానంద్ (69) అనారోగ్యంతో ఆదివారం హైదరాబాద్ లోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. జర్నలిజం లో సీనియర్ జర్నలిస్టుగా కామారెడ్డి ప్రాంతంలో మంచి పేరును సంపాదించారు. అందరి నోట్లో దయన్నాగా పేరు తెచ్చుకున్నారు. ఉదయం పత్రికలో జర్నలిస్టుగా ప్రారంభించి అనేక కథనాలు రాసి అందరికీ దయన్న (మిగతా 2లో)



# ఆసరా పింఛన్లు పెరిగేనా...?

**సూర్య ఎల్లారెడ్డి**



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి 2000 రూపాయల పింఛను 4000 రూపాయల వరకు అందజేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు ఆనాటి పథకం ను చేయూతగా మార్చి గల్లి గల్లి లో ఊరు వాడ పల్లె పట్నం అని తేడా లేకుండా ప్రచారం చేశారు ఆ ప్రచారాన్ని ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారు కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్ రెడ్డి మరి చేయూత పథకం ద్వారా 4000 రూపాయల పింఛన్ అందజేస్తారా.లేదా వేచి చూడాలి మరి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఇచ్చిన ఆరు హామీలలో రెండు హామీలు నిలబెట్టుకుంది ఇప్పటివరకు పింఛన్ పై ఎలాంటి ప్రస్తావన రాలేదు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోయింది ప్రభుత్వం ఇచ్చే చేయూత పథకం కొరకు పింఛన్దారులు ఎదురుచూస్తున్నారు పింఛన్ 4000 ఇస్తారా 2000 ఇస్తారా అని దానిపై ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు రాష్ట్రంలో రైతులకు రైతుబంధు రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి అనివార్య కారణాలతో గతంలో కొనసాగిన విధంగానే రైతుబంధు డబ్బులు వేశారు కానీ ఇప్పటివరకు రైతులకు రైతుబంధు డబ్బులు పడలేదని బ్యాంకుల చుట్టూ వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు దీంతో ఆసరా పింఛన్దారులు ఆందోళనకు గురి అవుతున్నారు తమ పరిస్థితి కూడా రైతుల లాగే కొనసాగుతుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి ఒక క్లారిటీ కి రావాలని పెన్షన్ దారులు అంటున్నారు ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు

# బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దాం.

### - CITU రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ

**సూర్య ఇందూర్**



జిల్లాలో పారిశ్రామిక కార్మికులు ఒక పక్క,స్కీం వర్కర్స్ అసంఘటిత కార్మికులు మరో పక్క లక్షల సంఖ్యలో ఉన్నారని,వీరందరి సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి,కార్మికుల సంసిద్ధత ని బట్టి పోరాటాలను చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దమని %జ×ుఖ% రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ వి రమ అన్నారు. ఈరోజు సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా వరకు షాపు నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో ముడిపడి ఉన్న కార్మిక వర్గం తమ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నారని,ఎన్నో ఆశలతో,ఆకాంక్షలతో ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు సంవత్సరం కాలం లోనే ఏ ఒక్క సమస్య పరిష్కరించలేని ప్రభుత్వం గా ఉన్నందున, కొన్ని రంగాల కార్మికుల్లో అసంతృప్తి తీవ్రత పెరుగుతూ,అనివార్యమైతే సమ్మె లోకి కూడా వెళ్ళడానికి సిద్ధమవుతున్నారని అన్నారు.మరి కొన్ని రంగాల్లో ఇప్పుడిప్పుడే అసంతృప్తి మొదలైం దని అన్నారు.స్కీం వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని,అరకొర వేతనాలతో పని చేస్తున్నారని,పని భారం రోజు రోజుకి పెరుగుతున్నదని అన్నారు.ప్రభుత్వ,ప్రైవేట్ పరిశ్రమల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 26 రోజుల పని ఇవ్వడం లేదని,నామ మాత్రపు వేతనాలు ఇస్తున్నారని అన్నారు.కనీసమైన గుర్తింపు కార్డ్ లు,ప్రమాద భీమా ఇతర ఏ సౌకర్యాలు అమలు జరగడం లేదని అన్నారు.కేంద్ర,రాష్ట్ర పాలక వర్గాలు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచుతున్నారని, ధరల భారం లో కార్మికులు బతకలేని పరిస్థితి వచ్చిందన్నారు.నెలల తరబడి వేతనాలను పెండింగ్ ఉంచుతున్నారని,దీనికి ఉదాహరణే గ్రామపంచాయతీ కార్మికులకు 6 నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని,గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నుండి పది నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.గ్రామ పంచాయతీ రంగం లో మల్టి పర్పస్ విధానం వచ్చిన తర్వాత కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారన మల్టి పర్పస్ వర్కర్స్. విధానం రద్దు చేయాలని మహిళా కార్మికులపై లైంగిక వేదింపులు జరుగుతున్నాయని అన్నారు. కార్మికులపై వేధింపులు కూడా పెరుగుతున్నాయి.కార్మికులకు ఎన్నికలకు ముందిచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని,ఇప్పటికైనా హామీల అమలుకు ప్రభుత్వం పూనుకోవాలని లేని యెడల మిలిటెంట్ పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.రోజు రోజుకి కార్మికుల సమస్యలు పెరుగుతున్న నేపథ్యం లో జిల్లాలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత మన సీఐటీయూ పైననే ఉన్నదన్నారు.నిరంతరం కార్మికులను అంటిపెట్టుకుని పని చేయాలని,సమస్యలకు ప్రభుత్వ విధానాలను ముడి పెట్టి కార్మికులకు అర్థమయ్యేలా చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్ నూర్జహాన్ కోశాధికారి స్వర్ణ , ఉపాధ్యక్షులు నన్నేసాభ మోహన్ కటారి రాములుగణేష్ సుకన్య రేణుక వాణి గంగాధర్, మధ్యాహ్నం భోజనం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే -మహాభాగ్యం

### - డాక్టర్ పిబి కృష్ణమూర్తి

**సూర్య మాక్లూర్**

మండలంలోని గొట్టుముక్కల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ మరియు మెగా ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షులు బీరెల్లి విజయరావు తెలిపారు.ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఆరోగ్యానికి సంబంధించిన మటుకు వివిధ సేవలు చేయటంలో రోటరీ ఎల్లప్పుడు ముందుంటున్నది. దీనిలో భాగంగానే ఆదివారం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి సౌజన్యంతో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం ద్వారా దాదాపు 175 మంది ప్రజలు సద్వినియోగం చేసుకోవడం జరిగినది. హైదరాబాద్ నుండి విచ్చేసిన డాక్టర్ల బృంద ం గ్రామ ప్రజలకు చికిత్స చేసి అవసంమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నేత్ర వైద్య నీపుణులు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పిబి కృష్ణమూర్తి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనంలో ప్రతి మనిషి ప్రతి ఆరు నెలలకు ఒకసారి తన ఆరోగ్యం పరీక్షలను చేసుకోవాలని దిన దినాన అనేక రకాల వైరస్ల కారణంగా వ్యాధులు వ్యాపిస్తున్నాయని వాటి నుండి దూరంగా ఉండడానికి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కొని ఆడారు.నేటి జీవన ంలో ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇటువంటి గ్రామ పరిధిలో ఏర్పాటు చేసినటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు జి రామ కృష్ణ,జుగల్ సోనీ,పర్శి రాజేశ్వర్,బిరెల్లి నర్సింగ రావు,రాజ్ కుమార్ సుబేదార్,సతీష్ షాహ,ఇస్గు రాజేశ్వర్,శ్రీరామ్ సోనీ,ధన్పాల్ శ్రీనివాస్ తదితరులతోపాటు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిరుద్,డాక్టర్ ముఖేష్ డాక్టర్ రమ్య, డాక్టర్ ఆఫ్రిన్, వారి సహచర బృందంతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి సిబ్బంది, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నెత్తురోడిన జాతీయ రహదారి.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

(మొదటి పేజి తరువాయి)

ప్రయాణిస్తున్న అక్షయ్ రెడ్డి (27) అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించగా, అక్షయ్ రెడ్డి తల్లి లక్ష్మి (50) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. రాజేశ్వర్ రెడ్డి, భూమవ్వ లు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. భూమవ్వ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాద బాధితులకు సంబంధించిన బంగారు వస్తువులను, ఫోన్ సెల్ ఫోన్ లను బంధువులకు అప్పగించారు. ఈ మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ చెప్పారు.

## కార్యకర్తల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

(మొదటి పేజి తరువాయి)

ఓదార్చారు. బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా 2 లక్షల రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గొప్ప ఆలోచనతో నేడు కార్యకర్తలకు ప్రమాద బీమా చేయడంతో బాదిత కుటుంబంలో ఆర్థిక సహాయం అందజేసి వారికి బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం ఇటీవల మరణించిన మంగళ అంజయ్య కుటుంబాన్ని పరామర్శించారు.సజ్జన్ పల్లి గ్రామ కార్యకర్తలు మాసన్న గారి రాములకు ప్రమాదంలో కాలు తీసేయగా వారిని పరామర్శించారు.అదే గ్రామనికి చెందిన పుట్టి రమేష్ తండ్రి ఇటీవల చనిపోయారని తెలిసి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. మెంగారం గ్రామములో వివిధ కారణాలచే మరించిన కార్యకర్త దుర్గగౌడ్, అన్నం రాజుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబాలకు అండగా బిఆర్ఎస్ పార్టీ,తానున్నానని భరోసా ఇచ్చారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్,పార్టీ నాయకులు ముదాం సాయిలు, నర్సింలు,గన్ను నాయక్,రూప్ సింగ్,బండి నరసింహులు,రాజశేఖర్ రెడ్డి,చాకలి రమేష్, విట్టల్,పరువయ్య ,ఆదిరెడ్డి, కాముని శ్రీను, వివేకానంద తదితరులు ఉన్నారు.

## కామారెడ్డిలో సీనియర్ జర్నలిస్ట్ అనారోగ్యంతో మృతి

(మొదటి పేజి తరువాయి)

జర్నలిస్టు గా పరిచయమయ్యారు. కామారెడ్డి మూదం గల్లీలో నివాసం ఉంటున్న ఆర్మిశెట్టి దయానంద జర్నలిస్టుగా ఉదయం, వార్త, ఆంధ్రప్రభ, మన తెలంగాణ, సూర్య, మనం, ప్రముఖ పత్రికలలో స్టాప్ రిపోర్టర్ గా వీధులు నిర్వహించారు. ఎంతోమంది జర్నలిస్టులను తయారు చేసిన దయానంద్ ఇక లేరు. అనే విషయాన్ని తెలుసుకున్న తోటి జర్నలిస్టులు ఆయన స్వ గృహానికి వచ్చి సంతాపం వ్యక్తం చేశారు. కామారెడ్డి సీనియర్ న్యాయవాది జేఏసీ కన్వీనర్ జగన్నాథం కు దయానంద్ చిన్ననాటి మిత్రుడు కావడంతో అతని మిత్రులు వచ్చి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోజర్నలిస్టులో బాలార్జునగౌడ్, శ్రీపతి, ఇంద్రసేనా రెడ్డి,జమాల్పూర్ గణేష్,సాక్షి వేణు గోపాల్,మెడికల్ రాజు,సిద్ధి రాములు, గంగాధర్,చింతల గోపి,వెంకటేశ్వర్లు,వెంకటేశం,మొహమ్మద్ ఆసిఫ్,కృష్ణ పత్రిక సురేష్,విజయానంద్,దశ గౌడ్, అంజలి రెడ్డి,సాయిలు, వెంకటరమణ,న్యాయవాదులు సిద్ది రాములు, శ్యాం గోపాల్ , స్థానిక వార్డ్ కౌన్సిలర్ ముదాం నవీన్, పీచు మోహన్ రెడ్డి వివిధ మండలాలకు సంబంధించిన నియోజకవర్గాలకు సంబంధించిన వీడియోకాల్రు అభిమా నులు రాజకీయ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**సూర్య- భిక్కనూర్**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరూ విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికయ్యారు. 52వ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు స్ఫూర్తి,సాయి శ్రేయాస్ లు సహజ వ్యవసాయం అంశంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శించిన "కృషి విజ్ఞాన్ మంత్ర" ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్,మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి విద్యార్థులను అభినందించారు.

# కుంగ్ ఫు కరాటే లో ఛాంపియన్ షిప్ సాధించిన శ్రీ సాయి విద్యార్థులు.

## - శ్రీ సాయి పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ రఫి

**సూర్య , నాగిరెడ్డి పేట్**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ నేషనల్ కుంగ్ ఫు కరాటే అండ్ టైక్వాండో పోటీల్లో నాగిరెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు 2024 చాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ రఫీ తెలిపారు. ఈ ఓపెన్ నేషనల్ కుంగ్ ఫు కరాటే అండ్ టైక్వాండో పోటీలను ఆదివారం శావోలీన్ డ్రాగన్ మార్టియల్



ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నర్సాపూర్ లో నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కరాటే పోటీల్లో వివిధ జిల్లాల నుంచి సుమారు 35 పాఠశాలలు పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. అందులో నాగిరెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఛాంపియన్ షిప్ 2024 ను సాధించినట్టు ప్రిన్సిపాల్ మహ్మద్ రఫీ తెలిపారు. శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు ఛాంపియన్ షిప్ ను సాధించిన పట్ల నాగిరెడ్డి పేట మాజీ ఎం పీ పీ రాజ్ దాస్ , పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ రఫి , పాఠశసల ఉపాధ్యాయులు , మండల ప్రజలు విద్యార్థులను అభినందించారు.



## స్వప్నలోక్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి స్వప్నలోక్ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద స్వప్నలోక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ హెల్త్ చెకప్ క్యాంప్ లో షుగర్, బీపీ, రక్త పరీక్షలు %ఛ% కళ్ళకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మెడిసిన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ పల్స హరీష్ గౌడ్, డాక్టర్ దివ్యభారతి, ఆప్తమాలజిస్ట్ లింబాద్రి, ల్యాబ్ టెక్నీషియన్ వినయ్ లు, స్వప్నలోక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొడకల గోవర్ధన్, ఉపాధ్యక్షులు పసులాది రాజు, కార్యదర్శి మాలావత్ దశరథ్, కోశాధికారి వజిర్ మారుతి రావు, నీలం రమేష్, పడిగెల రాములు, రామ శంకర్, ప్రశాంత్, బండారి సంజీవరెడ్డి, కొవ్వూరి వెంకటేశ్వర శర్మ కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇన్ స్పైర్ రాష్ట్రస్థాయి ప్రదర్శన కు ఎంపికైన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రాజెక్

**సూర్య-నవీపేట్**



జిల్లాస్థాయి ఇన్ స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో నవీపేట్ కు చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎన్నికైందని పాఠశాల కరస్పాండెంట్ హన్మాండ్లు తెలిపారు. ఇన్ స్పైర్ మనక్ జిల్లా స్థాయి లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన 4 ప్రాజెక్ట్ లకు అవార్డ్ లు రాగా శుక్ర, శనివారం నాడు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎఫ్. ఎస్. స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్ మరియు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024లో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఇందుప్రియ రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి ప్రదర్శన కు ఎన్నికయింది. రాష్ట్రస్థాయి ప్రదర్శన కు ఎన్నికైన విద్యార్థిని ఇందుప్రియ, గైడ్ టీచర్ శరత్ ను నవీపేట్ మండల విద్యాధికారి అశోక్, పిఆర్టియు మండల జనరల్ సెక్రటరీ శివకుమార్, కరస్పాండెంట్ హన్మాండ్లు అభినందించారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్

**సూర్య- నవీపేట్**



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందిన చిన్నదొడ్డి ప్రవీణ్ మొదటి సారిగా స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఆదివారం హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు ప్రవీణ్ ను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మండలంలో ప్రధానమైన సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు కలిసిన వారిలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జంగిటి రాంచందర్, విజయ్, ఎస్.కె బాబు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్ కు సన్మానం

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం దళిత నాయకులు సామజిక కార్యకర్త అయ్యాల సంతోష్ కు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా నాయ ఽకులు బంగారు రవి మాట్లాడుతూ., ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా అంకిత భావంతో పనిచేస్తూ, సమయం దొరికినప్పుడల్లా ఏ.ఎస్.ఆర్ ఫౌండేషన్ ద్వారా సామాజికంగా సేవాలందిస్తూ, మరొక వైపు దళితులను చైతన్యం చేస్తూ తన సమయాన్ని మొత్తం సమాజానికి కేటాయిస్తున్న సామాజిక కార్యకర్త మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్న అయ్యాల సంతోష్ కృషి హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగు గోవర్ధన్, బద్రి గంగారాం , బాలకృష్ణ, సుభాష్, లక్ష్మణ్, పవన్, పండరి, రవి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు...

**సూర్య - నవీపేట్**

మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద స్థానిక ఎస్సై వినయ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని పదిమందికి జరిమానా విధించడంతో పాటు మూడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి, సరైన ధ్రువపత్రాలు లేని రెండు వాహనాలను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చెట్టరీత్య నేరమని, వాహనదారులు అన్ని ధ్రువ పత్రాలు అనగా లైసెన్సు ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ పేపర్స్ కలిగి ఉండాలని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ దొరికితే సంబంధిత వాహన యజమానిపై కేసులు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. ఈ యొక్క తనిఖీల్లో ఏఎస్ఐ యాదగిరి గౌడ్ శ్రీనివాసరావు ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు చిట్టడి సుధాకర్ రెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సీఎం కప్ క్రీడలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జీడి భూపాల్, గ్రామ కమిటీ అధ్యక్షులు కర్రెల నాగరాజు,మాజీ రైతు బంధు కమిటీ అధ్యక్షులు గంగారెడ్డి,మాజీ సర్పంచ్ పున్న గంగయ్య, నిట్టూరి విరోబా,పిట్ల గోపాల్,స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్ఎం దశరథ్ విద్యార్థులు పాల్గొన్నారు



## వివాహ శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వంగేటి చిన్న నర్సారెడ్డి కుమారుడి వివాహం మండలంలోని రామేశ్వర్ పల్లి పాలకేంద్ర అధ్యక్షుడు తక్కల్ల రవీందర్ రెడ్డి కుమార్తెతో ఆదివారం వివాహం జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి, రాజంపేట సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్, తిప్పాపూర్ సొసైటీ అధ్యక్షుడు ఏనుగు వెంకట్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాణాల అమృతారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బోండ్ల రామచంద్రం, దుర్గా రెడ్డి, జూకంటి ప్రభాకర్ రావు, కృష్ణమూర్తి, కమలాకర్, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అంత్యక్రియల నిర్వహణ కోసం ఆర్థిక సహాయం అందజేత

**సూర్య రెంజల్**

మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మృతి చెందడంతో అంత్యక్రియల నిర్వహణ కొరకు మీకోసం మేము సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం గ్రామానికి చెందిన లచ్చింగారి సాయిలు మృతి చెందడంతో కుటుంబానికి పెద్దదిక్కు లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు మీకోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకుడు రఘుపతి లక్ష్మణ్ కు గ్రామానికి చెందిన సంఘం పెద్దలు సమాచారాన్ని అందించడంతో స్పందించి 10000(పది)వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంస్థ సభ్యులు చేతుల మీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు అటెండర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తూ, కుటుంబాన్ని పోషించేవాడు. అనారోగ్యానికి గురియై మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో మీకోసం మేము సేవా సంస్థ సభ్యులు సంతోష్, మోహన్, గ్రామ పెద్దలు, సంఘం పెద్దలు తదితరులు ఉన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపాలి

### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్పిలుపునిచ్చారు. పీసీసీ చీఫ్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా లో పట్టణ, మరియు మండల కేంద్రము లో ఘంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 రోజున తెలంగాణ బిల్లు ప్రక్రియ ప్రంభం అయ్యింది తెలిసిందే కాబట్టి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరతున్నాము.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని అంతేకాకుండా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే దిశగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులతో పాటు పట్టణ అధ్యక్షుల పండ్ల రాజు గురుకుల శ్రీనివాస్ గోనే శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి బంపర్ లక్ష్మణ్ గణేష్ పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితాలో వడ్డెరలను చేర్చాలి

**సూర్య రెంజల్**



ఎస్టీ జాబితాలో వడ్డెరలను చేర్చాలంటూ బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సోషల్ రెడ్డికి రెంజల్ మండలం వడ్డెర సంఘం అధ్యక్షులు సాయిలు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఆదివారం హైదరాబాదు స్వగృహంలో కలిసి వడ్డెరను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ ఇంటి పత్రాన్ని అందించారు. వడ్డెర జాతికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో వడ్డెర జాతికి ఎస్టీ జాబితాలో చేర్చి ప్రత్యేక కార్పొరేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వడ్డెర సంఘం ప్రతినిధులు శేఖర్, అంజి, బాబు తదితరులు ఉన్నారు.

## నేడే మెగా లోక్ అదాలత్‌లో సత్వరమే కేసులు పరిష్కారం చేసుకోండి.

### - సబ్ ఇన్స్పెక్టర్ బోజ్జా మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



నేటి నుండి ఈనెల 14వ తేదీ వరకు ఎల్లారెడ్డి లో మెగా లోకదాలత్ నిర్వహిస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్అది వారం ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న కక్షిదారుల కు లోక్ అదాలత్ ద్వారా మంచి అవకాశం గొడవలు వద్దు- రాజీ ముద్దు, వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి . ఒకవేళ ఇంతటితో కలిసి ఉంటాము అని నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి.అని అన్నారు లోక్ ఆ దాలత్ ద్వారా వివాదాలు,గొడవలు, వుంటే, ఇక గొడవలకు ఫుల్ స్టాప్ పెట్టేసేయాలి అని అనుకునేవారు రాజీ పడాలి అనుకుంటే . ఎల్లారెడ్డి కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందనీ అన్నారు . మీపై కానీ మీకు తెలిసిన వాళ్లపై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకి హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా కొట్టివేయబడును. ఏమైనా సందేహాలుంటే 8712526429ఫోన్ నంబర్ కు డయల్ చేసి మీ సందేహాలకు తీర్చుకోవచ్చు అని ఆయన తెలిపారు